ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 14.08.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర మంత్రివర్గం సమావేశం ఈరోజు రాష్ట్ర సచివాలయంలో జరుగుతోంది.
2. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. రాష్ట్రపతి ప్రసంగం ఈ సాయంత్రం 7 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.
3. నిషేధిత జాబితా లో ఉన్న భూముల సమస్యను బై-నంబర్ల ద్వారా పరిష్కరిస్తామని, హక్కుదారులకు పూర్తి భరోసా కల్పిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు .
4. దేశ 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని BSNL సంస్థ పలు కొత్త స్కీంలను ప్రారంభిస్తున్నట్టు తెలంగాణ రీజియన్ సి.జి.ఎం B. రవికుమార్ తెలిపారు.

--------------------------

**కేబినెట్ సమావేశం**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ రోజు రాష్ట్ర మంత్రివర్గం సమావేశం జరుగుతోంది. రాష్ట్ర సచివాలయంలో కొద్దిసేపటి క్రితం ప్రారంభమైన ఈ సమావేశం ప్రస్తుతం కొనసాగుతోంది. పలు సంక్షేమ పథకాలు, మెట్రో మొదటి దశ స్వాధీనం, రెండోదశకు అనుమతులు సాధించడం వంటి పలు అంశాలు ఈ సందర్భంగా చర్చకు రానున్నాయి.

పిటిసి, హైదరాబాద్

--------------------------

**PREZ- ADDRESS**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. రాష్ట్రపతి ప్రసంగం ఈ సాయంత్రం 7 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.అలాగే,దూరదర్శన్ అన్ని ఛానెల్లలో మొదట హిందీలోనూ, ఆ తర్వాత ఆంగ్లంలోనూ ప్రసారం అవుతుంది. రాత్రి 9 గంటల 30 నిమిషాలకు ఈ రాష్ట్రపతి ప్రసంగాన్ని ప్రాంతీయ భాషాలో ఆకాశవాణి ప్రసారం చేస్తుంది.

**NSD**

---------------------------------

**సిఎం- నిషేధిత భూములు:**

నిషేధిత జాబితా లో ఉన్న భూముల సమస్యను బై-నంబర్ల ద్వారా పరిష్కరిస్తామని, హక్కుదారులకు పూర్తి భరోసా కల్పిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తూ హైదరాబాద్ లోని కూకట్‌పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సముదాయం నిర్మాణానికి ముఖ్యమంత్రి నిన్న సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... కేపీహెచ్‌బీ కాలనీలో 11 ఎకరాల స్థలంలో నిర్మించే ఈ ఇళ్లకు రిజిస్ట్రేషన్ చార్జీలను సైతం రద్దు చేయాలని ముఖ్యమంత్రి, మంత్రులకు సూచించారు. స్థలాన్ని ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుందని, నిర్మాణ వ్యయంలో లబ్ధిదారులు కేవలం ఐదారు లక్షలు భరిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో 70 వేల ఉద్యోగాల భర్తీతో పాటు, సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న తీరును ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్ ,అజారుద్దీన్ ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**పిటిసి, మేడ్చల్ మల్కాజ్ గిరి**

--------------------------------

**గోదావరి పుష్కరాల సమీక్ష**

వచ్చేఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్ల సన్నద్ధతపై రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన ఈరోజు ఉదయం సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. మంత్రులు పొన్నం ప్రభాకర్ ,కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకట స్వామి ,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి , పలు శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పుష్కరాల సన్నద్ధత, ఏర్పాట్ల పురోగతిపై ఈ సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బస్ స్టేషన్లలో భవనాలు, ప్లాట్‌ఫారాలు, ప్రయాణికుల సౌకర్యాలు, పారిశుద్ధ్యం, తాగునీరు ,విద్యుత్ సదుపాయాలు, రోడ్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధి కి సంబంధించిన అంశాలను చర్చించారు.

**పిటిసి, హైదరాబాద్**

------------------------------------

**బి.ఎస్.ఎస్.ఎల్:**

దేశ 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని BSNL సంస్థ పలు కొత్త స్కీంలను ప్రారంభిస్తున్నట్టు తెలంగాణ రీజియన్ సి.జి.ఎం B. రవికుమార్ తెలిపారు. 1 రుపీ ఫ్రీడం 2.0 స్కీము, అలాగే దేశవాళీ సాంకేతికతతో GSPS పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు చెప్పారు.దీనిద్వారా మారుమూల ప్రాంతాలకు సైతం ఎలాంటి సమస్యలు లేకుండా మెరుగైన నెట్ వర్క్ అందుబాటులోకి వస్తుందన్నారు. త్వరలోనే దేశీయ సాంకేతికతతో జియోశాటిలైట్ సేవలను ప్రారంభించనున్నట్టు తెలిపారు.బి.ఎస్.ఎన్.ఎల్ ఫైబర్ ఫ్రీడం పథకం కింద 1 వెయ్యి 111 రూపాయల లాంచ్ ఆఫర్ ప్రకటించనున్నామన్నారు. నక్సలైట్ల సమస్య తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా తమ 4 జి నెట్వర్క్ పరిధిని విస్తరించడానికి 173 కోట్ల రూపాయల వ్యయంతో రెండు ప్రాంజెక్టులను చేపట్టనున్నట్టు తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ కార్యక్రమంలో భాగంగా BSNL- పాలీ క్యాబ్ ల భాగస్వామ్యంలో ఎలక్ట్రానిక్ నెట్

వర్కింగ్ పరికరాల ఉత్పత్తిని దేశవాళీగా చేపట్టనున్నట్లు కూడా రవికుమార్ తెలిపారు. ఈ సమావేశంలో పి.జి.ఎం వి.శ్రీనివాస్, పి.జి.ఎం కె. నవీన్ కుమార్ పాల్గొన్నారు.

**MSV**

--------------------------------

**మంచిర్యాల- గవర్నర్ ఆహ్వానం**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని లోక్ భవన్లో రేపు సాయంత్రం నిర్వహించే ఎట్ హోం కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంల ముదిగుంట గ్రామ సర్పంచ్ ఆకుల రవికుమార్ ను రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆహ్వానించారు. గ్రామంలో నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతూ ఇంటింటికీ ఇంకుడుగుంతలు నిర్మించడం, చెరువులు, నీటికుంటలు నిర్మించడం ఫలితంగా భూగర్భనీటిమట్టం పెరగడంపై ప్రధానమంత్రి నరేం ద్రమోదీ మన్ కీ బాత్ లో ముదిగుంట గ్రామాన్ని ప్రత్యేకంగా అభినందించారు స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా, రాష్ట్ర గవర్నర్ నుంచి తనకు వచ్చిన ఆహ్వానం పై సర్పంచ్ రవి కుమార్ ఆకాశవాణితో మాట్లాడుతూ....

**బైట్ ...సర్పంచ్ రవి కుమార్**

**పీటీసీ మంచిర్యాల జిల్లా**

----------------------------------

**గోదావరి రివర్ మేనేజ్మెంట్ .....**

హైదరాబాద్ లో ఈనెల 18న జరిగే గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశం ఎజెండా నుంచి తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దు అంశాన్ని తొలగించాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రాజెక్టుల అను మతులు రద్దు చేస్తే రాష్ట్ర సాగునీటి రంగంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశం విషయంలో బీజేపీ రాష్ట్ర

అధ్యక్షుడు రాంచందర్ రావు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసు కురావాలని ఆయన సూచించారు.

**పి టిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

--------------------------------

**నల్గొండ సాగర్- వర్షాలు....**

నల్లగొండ జిల్లాలో నిన్న సాయంత్రం నుంచి రాత్రి వరకు కురిసిన వాన రైతులకు ఊరటనిచ్చింది. చెరువులు, బోరు బావుల్లో నీరు లేక ఇబ్బంది పడుతున్న రైతులకు నిన్నటి వర్షం రాక తో  ఆశలు చిగురిస్తున్నాయి.

శ్రీశైలం ప్రాజెక్టు కుడి ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్పత్తి జరుగుతుండడంతో నాగార్జునసాగర్ కు 53 వేల క్యూసెక్కులకు పైగా వరద నీరు వస్తున్నది. దీంతో నాగార్జునసాగర్ లో నీటి నిల్వలు 523 అడుగులకు చేరాయి... ఈ సీజన్ లో 50వేల క్యూసెక్కుల వరద రావడం ఇదే ప్రథమం.  ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా  ప్రాజెక్టు నిండటానికి మరో 150 టీఎంసీలకు పైగా నేటి అవసరం ఉంది. సాగర్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున జంట నగరాలకు తాగునీటి కోసం కేవలం 1350 క్యూసెక్కులు మాత్రమే బయటకు వదులుతున్నారు.

**పిటిసి, నల్లగొండ**

-------------------------------------

**స్వాతంత్ర్యదినోత్సవం –జాతీయ జెండా**

ఖాది వస్త్రాల తయారీలో దేశంలోనే ప్రత్యేకంగా నిలిచిన గ్రామం కరీంనగర్ జిల్లాలోని వావిలాల. స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో నాయకులకు ఖద్దరు వస్త్రాలను అందించిన ఘనత కూడా ఆ గ్రామం సొంతం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఎర్రకోటపై మొదటి సారి ఎగురవేసిన జాతీయ జెండా వావిలాల లో తయారు చేసింది కావడం విశేషం. ఆ తరువాత కూడా వావిలాలలో తయారు చేసిన మూడు రంగుల జెండా ఎర్రకోటపై ఎన్నోసార్లు ఎగిరేలా చేసిన

ఘనత వావిలాల ఖాదికి దక్కింది. మహాత్మాగాంధీ స్ఫూర్తితో 1929 లో ఇక్కడ ఖాదీ పరిశ్రమను ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా వావిలాల ఖాది ప్రతిష్ఠాన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఆకాశవాణి ప్రతినిధి హనమాండ్ల సంపత్ కుమార్ తో మాట్లాడుతూ......

**బైట్ - శ్రీనివాస్**

**పీటీసీ - కరీంనగర్**

-------------------------------

**ఆసిఫాబాద్- హర్ ఘర్ తిరంగా**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని తిరంగా చైర్మన్ విశాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహిస్తున్నారు. సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తోపాటు, బిజెపి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అరిగెల నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఆసిఫాబాద్ నర్సింగ్ కళాశాలలో జరిగిన మరో కార్యక్రమంలో, జిల్లా అటవీశాఖ అధికారిని బాలమణి హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని సూచించారు.

**ఆసిఫాబాద్ – పిటిసి**

---------------------------------